రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## అంగన్‌వాడీలకు సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలం
### బిఎస్పీ జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు చేపట్టిన జన కళ్యాణ్ దివాస్ పర్యటనలో భాగంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో చెట్ల కిందే నేలపై సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అంగన్‌వాడీలు పడుతున్న అవస్థను గమనించి అక్కడున్న సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలతో మాట్లాడినట్లు బీఎస్పీ జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం వారికి షెల్టర్ ఏర్పాటు చేయడం లేదని, డివిజన్ సమావేశాలు నిర్వహించినప్పుడు 300 నుంచి 400 మంది అంగన్‌వాడీలు హాజరవుతారని, వారందరికీ ఒకే వాష్ రూమ్ ఉండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలకు సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదెపాక మోజస్, మండల అధ్యక్షుడు శివగళ్ల ఆంజేయులు, మున్సిపల్ అధ్యక్షుడు నేరేటి రాజు, ఫరూఖ్‌నగర్ ఉపాధ్యక్షుడు కోస్గి రాజు, గుండేటి నర్సింలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రితోపాటు ఎంపిని కలిసిన బిజెపి నాయకులు

**వికారాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వికారాబాద్ బీజేపీ నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.మాధవరెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజునాయక్, పోకల సతీష్ తదితరులు ఉన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ బీజేపీ నాయకులు

## రుద్రాభిషేకంలో పాల్గొన్న చైర్‌పర్సన్ మంజుల



రుద్రాభిషేకంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేశ్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య

**వికారాబాద్ రూరల్,నవంబర్ 30, ప్రభాతవార్త:** విశ్వ కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సేవ మండలి ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా రుద్రాభిషేక కార్యక్రమం కొనసాగుతోందని, వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గిరిధర్ రెడ్డి, సాధన ఆధ్వర్యంలో జరిగిన రుద్రాభిషేక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత 30 రోజులుగా జరుగుతున్న మహాన్యాస రుద్రాభిషేక మహోత్సవ ముగింపు కార్యక్రమం ఆదివారం స్థానిక రామ మందిరంలో జరుగుతోందని ఇట్టి రుద్రాభిషేక కార్యక్రమానికి భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావం అలవర్చుకోవాలి
### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్,నవంబరు 30, ప్రభాతవార్త:** వికారాబాద్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మహావీర్ వైద్య కళాశాల వైద్య బృందంచే శనివారం వికారాబాద్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించిన క్లబ్ సభ్యులను ఆయన అభినంధించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని, రాజకీయాల కతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. రాజకీయాల కంటే ముందు స్వంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టానని ఆయన గుర్తు చేశారు. కుటుంబ సభ్యుల జ్ఞాపకార్ధం ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు అవస రమైన వారికి సహాయం అందిస్తున్నాని తెలిపారు. పరిసర గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తే ట్రస్ట్ తరుపున సహాయం అందిస్తా ని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ నిర్మాణం వేగంగా జరుగుతుం దని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణ జరుగుతుందని, త్వరలోనే జిల్లా వాసులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వీటితో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, వికారాబాద్ క్లబ్ అధ్యక్షులు లవకుమా ర్, జి.నర్సిములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు సుధర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మహావీర్ వైద్యశాల వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## లగచర్ల పోరాటంలో ఎంపి పాత్ర కీలకం
### పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి స్వగృహంలో బీజేపీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విష్ణువర్థన్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీని రద్దు చేసే విషయంలో రైతుల విజయం మరియు గత 8 నెలలుగా పోరాటం చేస్తున్న ఎంపీ డీకే అరుణ కృషి, పట్టుదల వల్ల రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పరిశ్రమలు స్థాపించాలన్నా రైతులను ఇబ్బంది పెట్టకుండా, రైతుల సంపూర్ణ మద్దతుతో రైతులకు ఉపయోగపడే విధంగా సరైన నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని తెలిపారు. రైతుల పక్షాన బీజేపీ, ఎంపీ అరుణమ్మ ఎప్పటికీ అండగా ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రైతులు నష్టపోకుండా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్‌సింగ్, చేగు సుధాకర్, శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మిద్దె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి
### ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త**

పిఆర్‌సి రిపోర్టుని వెంటనే తెప్పించుకొని 35శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని ఎస్టీయూ టీఎస్ రాష్టోపాద్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానంద్‌గౌడ్ అన్నారు.శనివారం కొడంగల్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులందరికి మినిమం టైంస్కేల్ ఇవ్వాలని,ప్రభుత్వం ఇవ్వవలసిన పెండింగ్ డీఏలను అలస్యం లేకుండా ప్రకటించాలని,సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరింఆచలని అన్నారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగస్తులకు వర్తింప చేస్తున్న మెడికల్ రియంబర్సమెంట్ పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని అదేవిధంగా మెడికల్ రియంబర్సమెంట్ బిల్లులను అన్‌లైన్ విధానం ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా అద్యక్షులు వెణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా మధ్యాహ్న భోజన పథకం అమలులో అనేక సమస్యలు క్షేత్ర స్దాయిలో ఉండగా ఈ విషయంలో ప్రధానోపాద్యాయులు,ఇంచార్జ ఉపాద్యాయులను బాధ్యులను చేస్తు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.ఇట్టి విషయంలో ఎస్టీయూ సంఘం తీమ వాణిని ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకువెళ్ళే దిశగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండీ.షఫి మాట్లాడుతూ సమగ్ర కుల గణన సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్‌లకు పారితోషికం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.317 జీఓ ద్వారా నష్టపోయిన ఉద్యోగ,ఉపాద్యాయ బాధితులను వెంటనే స్వంత జిల్లాలకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్దిక కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్,వివిధ మండలాల అద్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
### రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, హాస్టళ్లు, గురుకులాలలో రాష్ట్ర విద్యా కమిషన్ ఆకస్మిక తనిఖీలను చేపట్టింది. ఈ నేపథ్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజక వర్గంలోని కొత్తూరు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంతో పాటు షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయా విద్యా సంస్థల్లో స్టాక్ గదిలో బియ్యం, నూనెలు, పప్పులు, కారం, తదితర వంట సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరగాయలను పరిశీలించారు. విద్యా కమిషన్ ఆకస్మిక తనిఖీలో వంట మనుషులతో పాటు ఉపాధ్యాయులతో కమిషన్ సభ్యురాలు మందాడి జ్యోత్స్న మాట్లాడా రు. నిత్యం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఎక్కడా అలసత్వాన్ని ప్రదర్శించవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట సామాగ్రి, భోజనాల విషయంలో కమిషన్ సంతృప్తి వ్యక్తం చేశారు.



వండిన వంటలను పరిశీలిస్తున్న మందాడి జ్యోత్స్న

## ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా జరుపుదాం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** డిసెంబర్ 1 నుడి 9వ తేదీ వరకు జరగనున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవాలలో భాగంగా షాద్‌నగర్ పట్టణంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేందుకు మున్సిపాలిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. రూ.20.50 లక్షలతో ప్రజాపాలన విజయోత్సవాల కోసం మున్సిపాలిటీ నిధులు కేటాయించేందుకు కౌన్సిల్ తీర్మాణం చేశారు. మున్సిపల్ అత్యవసస సమావేశానికి స్థానిక చైర్మన్ కె.నరేందర్ అధ్యక్షత వహించగా మున్సిపల్ కమిషనర్ నేతృత్వంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల కోసం రూ.20.50 లక్షలు కేటాయించేందుకు మొదటి అంశంగా చర్చ జరిపారు. ఇందులో మున్సిపల్ కార్యాలయం, పలు ముఖ్య కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలలో విద్యుత్ అలంకరణ దీపాల ఎల్ఈడీ లైట్స్ అమర్చేందుకు మూడు లక్షల రూపాయలు, విజయోత్సవ ర్యాలీ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు తాగునీరు మరియు స్నాక్స్ ఏర్పాటు చేసేందుకు రూ.50 వేలు, చెత్తను వేసే ప్రదేశాలలో చెత్తను తొలగించి ముగ్గులు వేసేందుకు రూ.30వేలు, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య సిబ్బందికి హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించేందుకు రూ.20 వేలు, డిసెంబర్ 7న షాద్‌నగర్ మినీ స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు, పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేసేందుకు, మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తి చేసిన స్టాల్స్ ఏర్పాటుకు, సౌండ్ సిస్టం, బొకేలు, శాలువాలు, స్నాక్స్, గెస్ట్ స్పీకర్ గౌరవ వేతనం చెల్లించేందుకు ఐదు లక్షల రూపాయలు కౌన్సిల్‌లో ఆమోదానికి చర్చ జరిగింది. అదేవిధంగా పారిశుధ్య సిబ్బందికి పీపీఈ కొట్లు కొనుగోలు చేసేందుకు మరో 5 లక్షలు, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా పారిశుధ్య సంరక్షణ సామాగ్రి పరికరాల కొనుగోలు, వాహనాలు మరియు పారిశుధ్య కార్మికులకు ఎంగేజ్ చేసేందుకు రూ.50 వేలు, పారిశుధ్య సిబ్బందికి భోజనాలు, ఇతర ఏర్పాట్ల కోసం ఒక లక్ష ఇలా మొత్తం విజయోత్సవాల కోసం రూ.20.50 వేల రూపాయలు ఖర్చు చేసేందుకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

**భారీ జాతీయ జెండా కోసం రూ.35 లక్షలు**

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నిరాశ్రయుల షెల్టర్ భవనం వద్ద 30.5 మీటర్ల పొడవు గల జాతీయ జెండా ఏర్పాటు చేసేందుకు లక్షరాల రూ.35 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని ఎజెండాలో రెండవ అంశంగా చర్చ జరిగింది. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా దీనికోసం వ్యయం చేసేందుకు సభలో తీర్మాణం కోసం పెట్టారు.

**మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకెళ్దాం**

మున్సిపాలిటీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నిధులకు వెనకాడకుండా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు చాలా మది ఈ అత్యవసర సమావేశానికి గైర్హాజరయ్యారు.

# ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించండి



గౌరవ వందనం స్వీకరించి పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

### త్వరలో ట్రాఫిక్ పోలీస్టేషన్‌కు టెండర్లు
### సిగ్నళ్ల పునరుద్దరణకు చర్యలు
### వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

**తాండూరు,నవంబరు 30, ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డిని ఆదేశించారు. శనివారం సాధారణ తనిఖీలలో భాగంగా తాండూరు పట్టణ పోలీస్టేషన్‌ను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సందర్శించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డితో కలిసి స్టేషన్‌లోని వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించి, ఈ యేడాది స్టేషన్ లో ఎన్ని కేసులు నమోదయ్యా యి..? ఎన్ని కేసులు పరిష్కారం అయ్యాయి..? పెండింగ్ కేసులు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. స్టేషన్ లో సిబ్బంది, కొరత వివరాలను పరిశీలిం చారు. అనంతరం ఎస్పీ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాండూ రు పోలీస్టేషన్‌లో కేసుల వివరాలను పరిశీలించడం జరిగిందన్నారు. అక్రమ రవాణా, జూదం, తదితర కేసుల పురోగతిని సమీక్షించడం జరుగుతుందన్నా రు. నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తాండూరుకు మంజూరైన ట్రాఫిక్ పోలీస్టేషన్ ను ప్రారంభించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే స్థలాన్ని గుర్తించి టెండర్లను ఆహ్వానించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీంతో పాటు తాండూరులో ట్రాఫిక్ సిగ్నళ్లను పునరుద్దరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా కొన్ని ప్రాంతాలలో కూడా సిగ్నళ్లను ఏర్పాటు చేస్తామ న్నారు. తాండూరు పోలీస్టేషన్ కు 97 మంది కానిస్టేబుళ్లు రావడం జరిగిం దని తెలిపారు. ఇందులో 66 మంది ఏఆర్ విభాగం నుంచి రాగా, మిగతా కమ్యూకేషన్ సిబ్బంది వచ్చారని తెలిపారు. మరోవైపు తాండూరులో అక్రమ ఇసుక రవాణాపై పోకస్ పెట్టడం జరిగిందన్నారు. మైన్స్, రెవెన్యూ నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు చేస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఈ 10 నెలల్లో 85 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. అంతకుముందు పోలీస్టేషన్ ను సందర్శిం చేందుకు వచ్చిన ఎస్పీకి స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. స్టేషన్‌లో విధులు, కేసుల పరిష్కారంలో కీలకంగా పనిచేసిన కానిస్టేబుళ్లను ఎ స్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐలు, ఏఎస్ఐ. కానిస్టేబుళ్లు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ వచ్చిన ప్రతి ఒక్కరికి సమాన గౌరవం ఇవ్వాలి
### -జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: పోలీస్‌స్టేషన్ వచ్చే ప్రతి ఒక్కరికి సమాన గౌరవం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. ఇటీవల పాసింగ్ ఔట్ పరేడ్ పూర్తి చేసుకొని జిల్లాలో రిపోర్ట్ చేసి, విధులలో చేరే సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ నూతన పోలీస్ కాన్స్టేబుళ్ళతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ ట్రైనింగ్‌లో నేర్చుకున్న విధంగా ప్రతి ఒక్కరు విధులను అంకితభావంతో, క్రమశిక్షణనాతో, సమయపాలన పాటిస్తూ చేయాలని అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయ ంకోవాలని, పోలీస్ స్టేషన్‌కు ఎవరు వచ్చిన ఎలాంటి బేధభిప్రాయాలు లేకుండా చూడలని తెలిపారు. ఎల్లప్పుడు ప్రజలతో స్నేహ భావంగా ఉండాలని, మంచి అలవాట్లను నేర్చుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. శారీరక ధృఢత్వం పైన ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని, జిల్లాకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలనీ సూచించారు. జిల్లాలో 97మంది రిపోర్ట్ చేసి, నేటి నుండి విధులలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎస్పీ కార్యాలయ ఏఓ జోతిర్మనీ, ఏఆర్ డీఎస్పీ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టు నాగేశ్వర్‌రావుకు బిజెవైఎం నాయకుల సన్మానం

**మేడ్చల్, నవంబర్ 30. ప్రభాతవార్త :** మేడ్చల్‌కు చెందిన భట్టు నాగేశ్వర్‌రావు టెలికమ్యూనికేషన్ అడ్వైజరి మెంబర్‌గా నియమితులైన సందర్భంగా ఆయనకు మేడ్చల్ బిజేవైఎం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బిజేవైఎం మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు కానుకంటీ వంశీ విజయ్, మహేష్, నరేందర్, సాయి, వంశీరెడ్డి, అజయ్, ప్రనయ్. సందీప్ యాదవ్, కేశవ్‌రెడ్డి తదితరులు ఆయన నివాసానికి తరలివెళ్లి ఆయనను శాలువాతో సత్కరించారు.



# విద్యార్థులు అసౌకర్యానికి గురైతే సహించేది లేదు
### ఎంపిడిఓ రామకృష్ణనాయక్

**కుల్కచర్ల, నవంబర్ 30, ప్రభాతవార్త :** మోడల్ స్కూల్స్, కేజీబీవీ, హాస్టల్లో విద్యార్థులు విద్యార్థినిలు అసౌకర్యానికి గురైతే సహించేది లేదని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ ను ఆయన సందర్శించారు. ఈ మేరకు విద్యార్థినిలు హాస్టల్లో గల పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పి స్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ అధికారులు హాస్టల్లో ఎటు వంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మోడల్ స్కూల్లో తాగునీటి వసతి, శానిటేషన్ ప ంలను ఆయన దగ్గరుండి చేయించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మె ను ప్రకారం భోజనం అందించాలని ఏదైనా వాటర్ ప్రాబ్లెమ్ జరిగిన వెంటనే పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకోవాలని ఆయన సూచిం చారు. ఇకముందు హాస్టల్లో ఎటువంటి సదుపాయాలు అందుబాటులో లేకుం డా నేరుగా ఎంపీడీవో ఆఫీస్ ను సంప్రదించాలని తద్వారా అధికారులకు నివేదించడం జరుగుతుందని విద్యార్థినులకు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ డిఈ సుబ్రహ్మణ్యం, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో రామకృష్ణ నాయక్

## విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి
### -ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్

**చేవెళ్ల నవంబర్ 30,ప్రభాతవార్త** పెరుగుతున్న ధరలకు అనుకుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్దుకు మెస్ చార్జిలను పెంచాలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్ల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పేరుగుతున్న ధరలకు అనుకుణంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలన్నారు. విద్యార్దులకు మద్యాహ్న బోజనంకు సరిపడ నిధులను మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న విద్యార్దులకు సకాలంలో మెస్ చార్జిలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, చరణ్‌గౌడ్, బేగరి తెజ, చందు, నాయిగౌడ్,బన్ని, అనిల్ కుమార్, బబ్లు, విష్ణు,ఇర్ఫాన్,విష్ణు పాల్గోన్నారు.



పాఠశాలను బంద్ చేయిస్తున్న అరుణ్ కుమార్

## లగచర్ల ఫార్మా కంపెనీ భూసేకరణ రద్దు పట్ల సిపిఎం హర్షం

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త**

సీపీఎం,భూ నిర్వాసితుల పోరాట ఫలితంగా లగచర్ల ఫార్మా కంపెనీ భూ సేకరణ నోటిఫికేషన్ రద్దు చేయడాన్ని సిపిఎం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ లగచర్ల,హకీంపేట్,రోటిబండ తండ,పులిచర్ల తండా ఫర్మా కంపెనీ ఏర్పాటు కోసం 1374 ఎకరాలు భూ సేకరణ చేయాలని ప్రభుత్వం గత సంవత్సరం నుంచి భావస్తున్నప్పటి నుండి ఫార్మా భూ సేకరణకు వ్యతిరేకంగా రైతాంగానికి మద్దతుగా సిపిఎం అనేక రూపాల్లో పోరాటాలు రూపకల్పన చేసి రైతులకు అండగా నిలిచిం దన్నారు.ఈనెల 11న జరిగిన లగచర్ల ఘటన అనంతరం సిపిఎం వామపక్ష రాష్ట్ర అగ్ర నాయకులు గ్రామాలను సందర్శించి రైతు కుటుంబాలను పరామ ర్శించి వాళ్ళ కుటుంబాలకు భరోసా కల్పించి గ్రామాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు ఫార్మా కంపెనీకి రైతులు భూములు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి సీఎంను ప్రభుత్వాన్ని పునరాలోచించే విధంగా ఇండస్ట్రియల్ కారిడార్‌కు గాని ప్రత్యామ్నాయ భూములు చూడాలని రైతుల భూములు తీసుకోవద్దని,సిపిఎం రాష్ట్ర నాయకత్వం ఫలితంగా భూ సేకరణ నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందన్నారు.





మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన నర్సింలును సన్మానిస్తున్న నాయకులు

## రైతుబిడ్డకు అరుదైనగౌరవం

**షాద్నగర్ ఏఎంసి డైరెక్టర్ నర్సింలుకు ఘన సన్మానం**

**నందిగామ నవంబరు 30 ప్రభాతవార్త** షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలిలో డైరెక్టర్ గా నియమితులైన నందిగామ మండల కేంద్రానికి చెందిన రైతుబిడ్డ చింతలపల్లి నర్సింలు ను పలువురు రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ నేతలు శాలువావేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన నర్సింలుకు షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడం సరైనదేనన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీలో కష్టపడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నర్సింలు సేవలను గుర్తించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సేవకుడిగా పనిచేసి తన పదవికి వన్నె తేవాలని ఆకాంక్షిస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అదిరోహించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పిట్టల రాములు, యువ నాయకులు బొర్ర ఆంజనేయులు (బంటు), చాకలి చెన్నయ్య, చింతలపల్లి యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ చింతలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు చేయూత..!



ఆల్ ఇన్ వన్ పుస్తకాన్ని బహూకరిస్తున్న లక్ష్మణ్ నాయక్

**నందిగామ నవంబరు 30 ప్రభాత వార్త** నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డతండా బాలవికాస కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు శనివారం కాంగ్రెస్ యువనేత జటావత్ లక్ష్మణ్ నాయక్ ఆల్ ఇన్ వన్ పుస్తకాన్ని బహూకరించారు. చిన్నారి బాల బాలికలు చదువుల్లో రాణించడానికి ప్రోత్సహిస్తున్న లక్ష్మణ్ నాయక్ సేవలను తండవాసులు అభినందించారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త** తలకొండపల్లి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిరుమని దశరథ గారు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు శ్రీ డోకూర్ ప్రభాకర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబానికి సంగిబావం తెలిపి మరియు వారి కొడుకు ను తిరుమని వెంకటయ గారిని హోదరిచి వారి కుటుంబానికి 3000/ రూపాయలు హార్దిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



**తలకొండపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిరుమణి దశరథం మృతి చెందిన విషయాన్ని మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/ సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ గారు 2000/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ జనార్ధ గౌడ్ యాదయ్య గౌడ్ తిరుపతి మల్లేష్ వెంకటేష్ గౌడ్ కృష్ణ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సత్తిరెడ్డి కృష్ణయ్య గౌడ్ గుండ్రాతి శంకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది జైశ్రీరామ్

### మహబూబ్‌నగర్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రభాకర్ రెడ్డి

**తలకొండపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతు పండుగ పేరున శుక్రవారం నాడు మహబూబ్నగర్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి తలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక బస్సులలో కాంగ్రెస్ శ్రేణులు తరలించారు. రైతు పండుగ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నా ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, రేణు రెడ్డి, అంబాజీ, అజీజ్, కృష్ణయ్య, సురేష్, రాములు యాదయ్య తోపాటు ఆయా గ్రామాల నుండి మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తరలి వెళ్లారు.

### నేడు మాలల మహానాడు సింహగర్జన

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త** నగరంలో ఆదివారం జరిగే మాలల మహానాడు సింహగర్జన కార్యక్రమానికి జిల్లా నుంచి మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని మేడ్చల్ జిల్లా మాలల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ కోరారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఉప్పరిపల్లిలో మాలల మహానాడు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు మోహన్‌కృష్ణ మాట్లాడుతూ మాలలు పెద్ద ఎత్తున మాలల మహానాడు సింహగర్జనకు తరలిరావాలని ఆయన కోరారు.

# రైతు పండుగకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



దోమ నుండి వెళ్ళిన రైతులు

**నందిగామ నవంబరు 30 ప్రభాతవార్త** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు పం డగ సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ఆధ్వర్యంలో నందిగామ మండలంలోని ఆయా గ్రామాల నుండి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్లో భారీగా తరలి వెళ్లారు. రైతు పండుగకు వెళ్ళిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు, నాయకులు పసుల బుచ్చయ్య, రాజు, జట్ట శ్రీశైలం, కూతురు పాండు, మంకాల శ్రీశైలం, శివగళ్ళ సుమన్, అం జి యాదవ్, చించేటి కృష్ణాగౌడ్, ఎర్రగారిర మేష్, టైలర్ కృష్ణ, కేశమోని అంజ య్య, ఆకుల జ్ఞానేశ్వర్ ,బుయ్యని వీరేందర్ గౌడ్ ,కుందారం వెంకటరెడ్డి, సాములయ్య, పాతులావత్ శ్రీను నాయక్ ,రూప్ సింగ్, శివగల్ల సత్తిపండు, చెన్నయ్య, జంగారిరాములు, మహిళా నేతలు బాలమని,సుధ తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

### రైతుపండుగకు బయలు దేరిన మండల రైతులు

**దోమ.నవంబర్ 30 ప్రభాతవార్త.** మహబుబ్‌నగర్‌జిల్లా భూత్పూర్ మున్సిపాలిటిలోని అమిస్తా పూర్ గ్రామములో జరిగిన రైతు పండుగ,వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొనేందుకు శనివారం నాడు దోమ మండల రైతులు పెద్దఎత్తున తరలి వెళ్ళారు.మండలము నుండి వ్యవసాయ శాఖ అదికారులు రెండు బస్సులు ఏర్పాటు చేయగా,మహిళారైతులు, మహిళాసంఘం సభ్యులు,రైతులు వెళ్ళారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హజరై రైతులకు,ప్రజలకు సంబందించి ఏమి హామిలు ఇవ్వబోతున్నారు అనే అం శంతో ఎంతోఆశతో మండల రైతులు వెళ్ళారు.వ్యవసాయానికి అనుబం



దరంగాలకు సంబందించిన 200 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా వాటిని తిలకించేందుకు రైతులు ఆసక్తిగా వెళ్ళారు.మండల కేంద్రము నుండి బస్సులు బయలు దేరగా మండల వ్యవసాయ అదికారి ప్రభాకర్‌రావు,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి,మాజి సర్పంచులు, గూడూర్ యాదవరెడ్డి,బాస్పల్లి అనంతయ్య,దోర్నపల్లి యాదయ్యసాగర్, నాచారం యాదయ్య, రాఘవేందర్‌రెడ్డి,బంగ్లయాదయ్యగౌడ్, రమేశ్‌గౌడ్ , శ్రీకాంత్‌రెడ్డి,శాంత్‌కుమార్,రాములు నాయక్, మహిళాసంఘం అధ్యక్షురాలు జ్యోతి,ఏఇవోలు,మహిళలు,వివిద గ్రామాల రైతులు వెళ్ళారు.

### తరలి వెళ్లిన కడ్తాల్ మండల రైతులు, పార్టీ శ్రేణులు

**కడ్తాల్, నవంబర్ 30, ప్రభాత వార్త :** ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పాలమూరులో జరిగే రైతు పండుగ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న చరిత్రను తిరగరాయడం ఖాయమని టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు రైతు పండుగ సందర్భంగా శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు వస్తున్న సందర్భంగా టీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాల్లో పాలమూరుకు తరలి వెళ్లారు. ఆటపాటలతో ఆనందాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు అమనగల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, డిసిసి కార్యదర్శి బిక్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికాంత్ గౌడ్, నాయకులు లక్పతి నాయక్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, ఇమ్రాన్, జగన్ గౌడ్, ఆనంద్, శబ్బు, వినోద్, రైతులు, మహిళలు, తరలి వెళ్లారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

**మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**కడ్తాల్, నవంబర్ 30, ప్రభాత వార్త:** కాంగ్రెస్ సర్కారు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ రైతులకు నయా పైసా న్యాయం చేయకుండా రైతు పండగ చేయడం హాస్యాస్పదంగా ఉందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రైతుల కోసం చేస్తుంది రైతు పండగ కాదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే దండగాని మండిపడ్డారు. రైతు పండగ కోసం రైతులు ఎవ్వరూ రావడానికి ఇష్టపడట్లేదని తమను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఫైర్ అయ్యారు. కడ్తాల్ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ అశోక్ మహేష్ రామచంద్రయ్య రవి శ్రీను కుమార్ జంగయ్య హంజాద్ మోబిన్ చందు శ్రీశైలం జగన్ సక్రు నరేష్ యాదయ్య రాములు శ్రీశైలం రామచంద్రి కృష్ణ శ్రీకాంత్ అంజి సుదర్శనమ్మ ఎల్లయ్య గౌరమ్మ మల్లయ్య దేవుల పుల్లయ్య నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు

### ఉచిత వైద్యశిబిరానికి 306 మంది హాజరు

**పూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో శనివారం డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి అద్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరానికి 306మంది రోగులు హాజరై వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది రోగులకు గుండె,కిడ్నీ,థాయ్‌రాడ్,బిపి,షుగర్,కంటిచూపు తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత సేవలతోపాటు మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంకుమార్,యువజన సంఘం నాయకులు బందయ్య,గోపాల్,మాణిక్యం,దేవయ్య,నర్సిలు,శ్రీను,రాజు,నరేష్,లడ్డు,రమేష్,మహేందర్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుసదస్సుకు వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**పూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌లో శనివారం సిఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన రైతు సదస్సుకు పూడూరు మండల కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీగా కదలి వెళ్లాయి.ఈ సందర్భంగా మధ్యాహ్నం మండలం పరిధిలోని సోమన్‌గుర్తిగేట్ సమీపంలోకి అన్నిగ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో కూడిన బస్సులు రాగా,పార్టీనాయకులు జెండా ఊపి యాత్రను ప్రారంభించి,బస్సుల్లోనే మహబూబ్‌నగర్‌కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పి రఘునాథ్‌రెడ్డి,పెంటయ్య,ప్రధాన కార్యదర్శులు ఎస్,శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్,నాయకులు అజీంపటేల్, రామస్వామి,శ్రీనివాస్‌రెడ్డి బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

## రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలి

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్‌రమణా రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త :** శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆశిస్సులతో రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్‌రమణా రెడ్డి ఆకాక్షించారు. శనివారం రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామం పరిధిలోని శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. పాడిపంటలతో రాష్ట్ర విరాజిల్లాలని స్వామివారికి కోరుకున్నారు. ఆయనే వెంగట మంచాల మండలం బిజెపి అధ్యక్షులు పాండాల జంగయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, నాయకులు వింజమూరు వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య తదితరులున్నారు.



**శంషాబాద్ మండలం నర్కుడలోని ఓయాసిస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శనకు వెళ్లి ప్రదర్శినిని తిలకిస్తున్న చేవెళ్ల ఇంటర్‌నెషనల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కళ్యాణి, శ్రవంతి, అష్రఫ్ తదితరులు (చేవెళ్ళ – ప్రభాతవార్త)**



### తెలంగాణ మాలి దశ ఉద్యమ అమరవీరుడు కిష్టయ్య



చిత్రపటం కు నివాళులర్పిస్తున్న ముదిరాజ్ నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 30,ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని భూ లక్ష్మి చౌరస్తా లో ఆయన చిత్రపటం కు పూలమాల వేసి నివాళ్ళు ముదిరాజ్ నాయకులు అర్పించారు. ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన బీసీ డీ నుంచి బీసీ ఏ గ్రూపుకు మార్చాడం వంటి హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మండల అధ్యక్షులు గుండుగారి తిరుపతయ్య ముదిరాజ్, పిఏసీఎస్ వైస్ చెర్మన్ తొత్తున వోణి కృష్ణ ముదిరాజ్, నీరటి రాంచద్రయ్య ముదిరాజ్, కోడి వెంకటయ్య ముదిరాజ్, కోస్గి హన్మంతు ముదిరాజ్, గుడుగారి రవీందర్ ముదిరాజ్, పెద్దేముల నర్సిములు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన చేసి పరిశీలిస్తున్న అధికారులు

**దోమ.నవంబర్ 30 ప్రభాతవార్త.** మండల పరిదిలోని 36 గ్రామ పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మండల అదికారులు సుడిగాలి పర్యటన జరిపి పరిశీలిస్తున్నారు.శనివారం నాడు మండల పరిదిలోని దొంగ యెన్కెపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బముగ పాఠశాలలోని ఉన్న వసతులను క్షుణంగా పరిశీలిస్తు విద్యార్థులను చదువుపై, బోజనంపై వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.రోజుకు రెండు పాఠశాలలను సందర్శించి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం,వంటలకు ఏజన్సీ వారు తెస్తున్న నూనేతో పాటు అన్ని రకాల వస్తువులను గడువు తేదితో సహా పరిశీలిన జరుపుతున్నారు.విద్యార్థులకు అందిస్తున్న మద్యాహ్నా బోజనం నాణ్యత ఇతర విషయంములో ఎలాంటి పొరపాట్లు జరిగిన బోజననిర్వహకులు, ప్రదానోపాద్యాయులుపూర్తి బాద్యత వహింవలసివస్తుందని బాద్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో యంపిడివో మహేశ్‌బాబు,యంయివో వెంకట్,పాఠ శాల చైర్మెన్,ప్రదానోపాద్యాయులు పంచాయతీకార్యదర్శి,విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి బోజనం చేశారు.

## సమగ్ర సర్వే పూర్తి



సర్వే పత్రాల ు అందిస్తున్న ఉపాధ్యాయులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 30,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే 100 శాతం పూర్తయిన సందర్భంగా సూపర్వైజర్ సత్తయ్యకు ఫారాలు అందజేసిన ఎన్యూమరేటర్ గౌరారం గోపాల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టేకుల గడ్డ తండా హెబిటేషన్ పరిధిలో ఎన్యూమరేటర్లకు రెండు బ్లాకులు కేటాయించారు. 40వ బ్లాక్ లో 125 నివాసాలు 41వ బ్లాక్ లో 120 నివాసాలను గుర్తించామన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు డోర్ లాక్, వలస వెళ్లిన వారి ఇండ్ల సమాచారం సేకరించామని అన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 245 నివాసాలను గుర్తించగా, శనివారం వరకు 245 నివాసాల్లో 100 శాతం సర్వే ప్రభుత్వ గడువు మేరకు పూర్తి చేశామని గౌరారం గోపాల్, శ్రీనివాస్ తెలియజేశారు. అదే సందర్భంలో ఎన్యూమరేటర్లకి ఇచ్చే రెమ్యూనరేషన్ సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా ప్రకటించి సర్వే పూర్తయిన వెంటనే ఇవ్వాలని అన్నారు.

## వికలాంగులకు పెన్షన్ వెంటనే పెంచాలి

**కీసర,నవంబరు30,ప్రభాతవార్త:** వికలాంగులకు పెన్షన్ 6 వేలకు పెంచి వెంటనే అమలు చేసి,కొత్త పెన్షన్లను కూడా మంజూరు చేయా లని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ డిమాండ్ చేశారు.శనివారం కీసరలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దీక్ష చేసి ఆర్‌డిఓకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు పెన్షన్ 6



వేలకు పెంచుతామని వృద్దులు,వితంతువుల పెన్షన్ 4 వేలకు పెంచేతామని హామీ ఇచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సమంజసమని ప్రశ్నించారు.పెన్షన్ 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు కొత్త పెన్షన్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జిఓ 34 ఇచ్చిందని దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు.వికలాంగులతో ప్రత్యేకంగా ప్రగ్యేకంగా గ్రూప్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్,రమేష్,జిల్లా కమిటీ సభ్యులు షైన్ బేగం,రమేష్,శివ,మల్లేష్,ఉపాధ్యక్షులు లక్ష్మీపతి,బాలయ్య, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు

## పౌర హక్కులకు భంగం కలిగించకుండా చూడాలి

**నవాబుపేట నవంబరు 30,ప్రభాతవార్త :** పౌరులందరు పౌర హక్కులకు భంగం కలిగించకుండా కలిసిమెలిసి జీవించాలని తహశీల్దార్ జయరాం అన్నారు. శనివారం మండల పరిధిలోని మాదారంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భిన్నత్వంలో ఏకత్వంలా జీవించాలని సూచించారు. మేడ నమ్మకాలను నమ్ముతూ కొందరు ఇతరుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తారని ఇది పూర్తిగా పౌరహక్కులకు విరుద్ధమని ఆయన చెప్పారు. చట్టాలను గౌరవించి సామరస్యపూర్వకంగా జీవించాలని అన్నారు. అదే విధంగా అంటరానితనాన్ని పాటించటం కూడా చట్టవిరుద్ధమని చెప్పారు. ఇతరుల హక్కులకు ఏలాంటి విఘాతం ఏర్పడిన అది పౌరహక్కులకు విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఇంచార్జ్ అబ్దుల్‌రహమాన్, మాజీ సర్పంచ్‌లు అంజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**నవాబుపేట నవంబర్ 30,ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ ఎక్‌మామిడి గ్రామ కమిటీ శుక్రవారం ఎన్నుకున్నట్లు జిల్లా నాయకుడు గుట్టకింది రవిమాదిగ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామకమిటీ అధ్యక్షునిగా మొగ్లిజాల నర్శింలుమాదిగ, అధికార ప్రతినిధి బట్ట ఈశ్వర్‌మాదిగ, ఉపాధ్యక్షుడు ముక్క అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మొగ్లజాల విక్రంమాదిగ, కార్యదర్శులు ముక్కు పరమేశ్‌మాదిగ, కౌకుంట్ల రాహుల్‌మాదిగ, కోశాధికారి ప్రదీప్‌మాదిగ, సలహాదారులుగా లక్ష్మన్‌మాదిగ, దేవయ్యమాదిగ, కృష్ణమాదిగ, నర్శింలుమాదిగ, ప్రేమ్‌మాదిగలకు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ నాయకులు రత్నంమాదిగ, రాంచంద్రయ్యమాదిగ, కృష్ణమాదిగ, నర్శింలుమాదిగ, పరమానందంమాదిగ, బద్రిమాదిగ, బక్కని నర్శింలుమాదిగ, శివలింగంమాదిగ, రాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్ర అయ్యప్ప స్వాములను కలిసిన నాయకులు

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి షాబాద్ నుండి పాదయాత్రతో బయలుదేరిన అయ్యప్ప స్వాములను నాయకులు శనివారం కలిశారు. కొద్ది రోజుల క్రితం షాబాద్ నుండి పాదయాత్రతో బయలుదేరిన గురుస్వామి లక్ష్మణ్, మల్లేష్, రాము, రాఘవేందర్, శ్రీనాథ్‌స్వాములు తమిళనాడులోని నమక్కల్ చేరుకున్నారు. స్వాములను షాబాద్ మండలానికి చెందిన నాయకులు జడల రాజేందర్‌గౌడ్, కమ్మరి శ్రీను, కరుణాకర్‌చారి, ఎర్రోళ కృష్ణ, ఎర్రోళ శ్రీనివాస్ కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## పీఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**-ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్‌గౌడ్**

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త** పిఆర్‌సి రిపోర్టుని వెంటనే తెప్పించుకొని 35శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని ఎస్టీయూ టీఎస్ రాష్టోపాద్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానంద్‌గౌడ్ అన్నారు.శనివారం కొడంగల్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులందరికి మినిమం టైంస్కేల్ ఇవ్వాలని,ప్రభుత్వం ఇవ్వవలసిన పెండింగ్ డీఏలను అలస్యం లేకుండా ప్రకటించాలని,సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరింఆచలని అన్నారు.మోడల్ స్కూల్ ఉపాద్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగస్తులకు వర్తింప చేస్తున్న మెడికల్ రియంబర్స్‌మెంట్ పరిమితిని రూ.2లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని అదేవిధంగా మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులను అన్‌లైన్ విధానం ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా అద్యక్షులు వెణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా మధ్యాహ్న భోజన పథకం అమలులో అనేక సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉండగా ఈ విషయంలో ప్రధానోపాద్యాయులు,ఇంచార్జ ఉపాద్యాయులను బాధ్యులను చేస్తు చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.ఇట్టి విషయంలో ఎస్టీయూ సంఘం తీమ వాణిని ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకువెళ్ళే దిశగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి.షఫి మాట్లాడుతూ సమగ్ర కుల గణన సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్‌లకు పారితోషికం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.317 జీఓ ద్వారా నష్టపోయిన ఉద్యోగ,ఉపాద్యాయ బాధితులను వెంటనే స్వంత జిల్లాలకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యులు పవన్‌కుమార్,వివిధ మండలాల అద్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,నవంబరు30,ప్రభాతవార్త:** ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం అత్యవసర సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులకు,ఆర్బన్ డేలో భాగంగా 1 డిసెంబరు నుండి 9 డిసెంబరు వారకు రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి,కౌన్సిలర్లు చింతల సరిత,ఎలిజాల నాగేష్,గోక కళావతి,బుదవరం తిరుమంగల లక్ష్మీ,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత ఆంజనేయులు,కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి,కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,కొట్టె దివ్య దయాకర్,ర్యాల ప్రియాంక,మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,బదనాపురం శ్రీనివాస్,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్‌గౌడ్,అన్నంరాజు సుమిత్ర,కో ఆప్షన్ సభ్యులు,స్వప్న,ఆదం షఫిక్,ఎండి రఫియా,మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యం

**- ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బోడ వంశీ**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండ నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బోడ వంశీ ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యాలయాల్లో వివిధ ఘటనలు జరుగుతున్న విద్యార్థులు మృతి చెందుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయన్నారు. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయని... రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే ఒక సంవత్సరం గడిచిపోతుందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయిందన్నారు.ఇలాంటి సంఘటనలకు బాధ్యులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ సభ్యులు దేవరకొండ భాను, ఎం.డి సైఫ్, ఎం.డి సలీం పాల్గొన్నారు.

# రైతన్న చరిత్ర తిరగరాసేది రేవంత్ రెడ్డే

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతు పండగ కార్యక్రమానికి తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పాలమూరులో జరిగే రైతు పండగ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతన్న చరిత్రను తిరగరాయడం ఖాయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాలమూరు రైతు పండగ సందర్భంగా సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు పెద్దఎత్తున ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలలో వందలాదిగా పాలమూరుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ ఒక ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలు వ్యవసాయం కోసం, రైతుల సంక్షేమం కోసం కేటాయించడమంటే రైతులు మాపై పెట్టుకున్న నమ్మకమని స్పష్టం చేశారు. ఇక ఈ సంతోష సమయంలో అన్నదాలతో కలిసి రైతు పండగలో పాలు పంచుకోవడానికి ఉమ్మడి పాలమూరుకు వస్తున్నానని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. తరతరాలుగా ఈ వెనకబడ్డ పాలమూరు జిల్లా అంటే చిన్నచూపు అని గత బీఆర్ఎస్ పాలకులకు ఓట్లు కావాలి.. సీట్లు కావాలి.. కానీ అభివృద్ధి మాత్రం వాళ్ల ప్రాంతాలలోనే జరగాలి అన్నట్లుగా ఉమ్మడి పాలమూరు పరిస్థితి మిగిలిపోయిందని అన్నారు. పక్కనే కృష్ణ, తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నా సాగునీటికి, తాగునీటికి నోచుకోలేని పరిస్థితులు, వెంటాడే కరువు కాటకాల నుంచి బయటపడేందుకు వలసల బాట పట్టారన్నారు. కన్నీటి గోసతో సాగుతున్న బతుకులను బాగు చేస్తామంటూ ప్రగల్భాలు పలికి ప్రపంచ బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి ఈ ప్రాంతాన్ని కాక వారి సొంత ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్న వారు కొందరైతే మరికొంతమంది తప్పని పరిస్థితుల్లో కొంత అభివృద్ధి చేశారే తప్ప దక్షిణ తెలంగాణలో కరువు తీర్చలేదు.. వలసలు ఆపలేదని విచారం వ్యక్తం చేశారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రి అయితే తమ కష్టాలు తీరుతాయని ఎదురుచూసిన పాలమూరు ప్రజలకు ఎప్పుడు అడియాసలే మిగిలాయని కానీ పాలమూరు బిడ్డ రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు జిల్లాలోనే రైతు పండగ జరుగుతుండడం గొప్ప శుభ పరిణామమన్నారు. ఈ ప్రాంత కష్టాలు తెలిసినవారు, ఈ ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఉమ్మడి పాలమూరు జిల్లా కష్టాలు తీరుతాయని నమ్మి కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో ఈ జిల్లా ప్రజలు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాల్లో ఏకంగా 12 స్థానాలు గెలిపించి ఇచ్చారన్నారు. ఇప్పటికీ పలు సందర్భాలలో ఉమ్మడి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిచిన, పెండింగ్ ప్రాజెక్టులు, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికి సంబంధించి చర్చలు జరిగాయని ఆచరణ దిశగా అడుగులు పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డన జరుగుతున్న రైతు పండగ కార్యక్రమానికి హాజరవుతుండడంతో ఈసారి స్పష్టమైన హామీలు ఇచ్చి వాటిని పూర్తి చేస్తారని, ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగం, జనం ఆశిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తిచేసి కృష్ణమ్మ జలాలతో ఈ ప్రాంత రైతుల పాదాలు కడుగుతానని పదేపదే చెబుతూ వచ్చారని, కారణాలు ఏవైనా 8 ఏండ్లు దాటినా పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల పాలమూరు జిల్లా ఒరిగిందేమీ లేదని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, మహిళా రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## బాగా చదువుకోండి మీరు అడిగినవన్నీ చేస్తా

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలతో అప్పుడే మరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవాలు జరుపుకుంటారు. అలాగే మనదేశంలోనూ ప్రతి సంవత్సరం బాలల దినోత్సవాన్ని జరుపుకుంటాం. భారత మాజీ ప్రధాన జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం రోజున రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ బాలికల హైస్కూల్‌ను ఇటీవల సందర్శించారు. పాఠశాలలో తాగడానికి విద్యార్థినులకు కనీసం మంచినీటి సౌకర్యం లేకపోవడంతో పలువురు విద్యార్థినులు ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే చిన్నారి విద్యార్థినుల అవసరాలను అర్థం చేసుకొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ఒక లక్ష యాభై వేల రూపాయల సొంత ఖర్చులతో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ బాలికల పాఠశాలకు సమకూర్చారు. ప్రభుత్వ విద్యార్థినులు, అధ్యాపకులు అధికారుల సమక్షంలో వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థినులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే స్పందిస్తూ షాద్‌నగర్ పాఠశాల విద్యార్థినులు మంచి గుర్తింపు తీసుకురావాలని, అందుకు బాగా కష్టపడి చదువుకోవాలని, అప్పుడు విద్యార్థినులు ఏం కోరినా తమ క్లాస్ రూమ్‌కు వచ్చే విధంగా ప్రతి అవసరాన్ని తీర్చుతానని ఎమ్మెల్యే విద్యార్థినులకు అభయం ఇచ్చారు. పాఠశాలకు కావలసిన అన్ని వసతులను అటు ప్రభుత్వం ద్వారా లేకపోతే ఎవరైనా దాతల ద్వారా సమకూర్చే ప్రయత్నం చేస్తానని శంకర్ భరోసా ఇచ్చారు. చిన్నారులు కష్టపడి బాగా చదువుకోవాలని తమ పాఠశాలకు, ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా ఆయన భోజనాలను ఎలా తయారు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## నో కాంప్రమైజ్.. పనులు నాణ్యతగా చేపట్టాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం పరిశీలించారు. భవన నిర్మాణ పనులు త్వరగా చేపట్టడమే కాకుండా నాణ్యత విషయంలో నో కాంప్రమైజ్ అని, ఈ భవనం చరిత్రలో చిరకాలం నిలిచిపోవాలని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. నూతన ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి తనవంతుగా సహకారాన్ని అందిస్తూ టీఎన్‌జీవోస్ అధ్యక్షులు, మధురాపుం గ్రామనివాసి ఎం.వెంకట్ రెడ్డి రూ.1.50 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యేకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా రాజీ పడకుండా భవన నిర్మాణాన్ని పకడ్బందీగా నిర్మించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఖర్చు ఎంతైనా పర్వాలేదు గానీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భవనాన్ని అత్యంత నాణ్యతగా నిర్మించాలన్నారు. జనవరి 26 వరకు బిల్డింగ్ స్లాబ్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపీపీ పిస్నింటి మధుసూదన్ రెడ్డి, కె.చెన్నయ్య, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘు, రాయికల్ శ్రీనివాస్, సయ్యద్ ఖదీర్, శేఖర్, లింగారెడ్డిగూడెం అశోక్, నవీన్, జాంగారి రవి, మహ్మద్ ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, ఆర్ల యాదయ్య, వీర్లపల్లి అన్వర్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి



మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మహేందర్ పటేల్‌ని సన్మానిస్తున్న నాయకులు

**కీసర, నవంబరు30, ప్రభాతవార్త:** మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలని మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలోని రామలింగేశ్వస్వామి సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులుగా చిందం మహేందర్ పటేల్‌ని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరుకాపులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాపై నమ్మకం ఉంచి రెండవ సారి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించడానికి శాయశక్తులుగా కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, కోశాధికారిగా మల్యాల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ స్థాపక అధ్యక్షులు లక్కాకుల సురేష్ పటేల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వేల్పుల శ్రీనివాస్ పటేల్, గౌరవాధ్యక్షులు కర్ర వెంకన్న పటేల్, తేళ్ల శ్రీధర్ పటేల్, క్రమశిక్షణ కన్వీనర్ ఏనుగు వెంకటేశ్వర్లు పటేల్, కో కన్వీనర్‌గా టేసిని విష్ణు పటేల్, సంద ముత్తన్న, ముఖ్య సలహదారులు చెంది శ్రీనివాస్ పటేల్, కనుకయ్య పటేల్, ఆర్‌బిఐ రాజన్న పటేల్, మదూరి రవి పటేల్, పోగుల ఆంజనేయులు పటేల్, గంధం వెంకన్న పటేల్, రాచమల్ల లక్ష్మణ్ పటేల్, మలిశెట్టి శ్రీనివాస్ పటేల్, చికోటి సంతోష్, ఉపాధ్యక్షులుగా తోట నరేష్ పటేల్, ఉప్పు వీరేష్, ఆకుల భాస్కర్, కొంతం శ్రీనివాస్, చేవూరి సుధాకర్, రాంశెట్టి వెంకటేష్, కమలాకర్, క్రిష్ణ ప్రసాద్, అనిల్, కదుదల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా తాటిశెట్టి రాజయ్య, రాం నరసయ్య, అప్పల మహేందర్, దేగల క్రిష్ణ, గాడి రాము, అయ్యగారి రాజు, సంయుక్త కార్యదర్శి మాడిశెట్టి నరేందర్, మదూరి వీరేశం, కంభం రమేష్, రంగ నరసయ్య, అయ్యగారు రాజలిం గం, అప్పల అభిరం, రాజు, శంకర్, కార్యవర్గ సభ్యులు నరేష్, సుధాకర్, రమేష్, మురళి, నవీన్, నాగరాజు, నాగేశ్వర్‌రావు, జొన్నలగడ్డ ప్రభాకర్, చంద్రశేఖర్, శివ, పుట్టరాజు శరత్, మహేంద్రభూ పతి, రాము, గోసాల శ్రీనివాస్, పుల్ల వెంకటేష్ ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా బ్లాక్ ఫ్రైడే కార్యక్రమం

అమేజాన్ ఇండియా తమ ప్రారంభోత్సవపు బ్లాక్ ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రకటించింది, నవంబర్ 29 నుండి డిసెంబర్ 2 వరకు ఇది కొనసా గుతుంది. అంతర్జాతీయంగా భారీగా సంబరం చేసుకొబడే, అమేజాన్ ఇండియా వారి మొదటి బ్లాక్ ఫ్రై కార్యక్రమం యాపిల్, శామ్ సంగ్, సోనీ, నైక్, కాల్విన్ క్లీన్, ఆడిడాస్, టమ్మీ హిల్ ఫిగర్, పనసోనిక్, జీన్ పాల్, డాబర్, ఎల్జీ, అల్డో, స్వరోవ్ స్కిసహా బ్రాండ్స్ మరియు ఎలక్ట్రా నిక్స్, ఉపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ శ్రేణులపై డీల్స్‌ను అందిస్తోంది.

## విద్యార్థుల ప్రాణాలతోప్రభుత్వం చెలగాటం

### బిజెపి కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ కుంద్రు నర్సిములు

**దౌల్తాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త;** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని బిజెపి కొడంగల్ నియోజకవర్గ కన్వీనర్ కుంద్రు నర్సిములు అన్నారు. ఈ సందర్భంగా శనివారంరోజు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పురుగుల అన్నం వడ్డించడంతో అనేకమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. ఒకే సంవత్సరంలో ఎంతో మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రుల పాలయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని సంబంధిత విద్యాశాఖ మంత్రిని ప్రకటించాలని, విద్యార్థులకు సరైన న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, నవంబరు 30 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా రైతు పండుగ వేడుకలో వేదికపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం సీఎం తలపై గౌరవంగా పగిడీ పెట్టారు. అనంతరం సభకు హాజరైన ప్రజలకు, రైతులకు అభివాదం చేశారు.

## విద్యాకమిషన్ మెంబర్ జోస్న పాఠశాలల ఆకస్మిక తనిఖీ,

**మొయినాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎడ్యుకేషన్ మెంబర్ జోత్స్న మొయినాబాద్ మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు, ప్రధానంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెడుతున్నటువంటి భోజనాలు వికటించి అస్వస్థకు గురిఅవుతున్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు రాష్ట్ర ముఖ్యంత్రి రేవెంత్ రెడ్డి పిలుపు మేరకు విద్యాకమిషన్ మెంబర్ జోస్న, జిల్లా విద్యాదికారి సుశిందర్ రావు, డిఐఈవో వెంకయ్య నాయక్, మండల ఎంఈవోతో కలిసి మండలంలోని అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘీక సంక్షేమ పాఠశాలలు శంకర్‌పల్లి, చిల్కూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, ప్రధానంగా విద్యార్థులకు భోజనం సిద్ధం చేసేటువంటి వంట గదులను, స్టోర్ రూమ్‌లను, భోజనశాలలను పరిశీలించారు, అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టేటువంటి భోజనాల్లో నాణ్యత లోపించకూడదని, అలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, పాఠశాలలకు సరుకుల, కూరగాయాలు సరపారచేసేటప్పుడు, వాటిలో ఏమాత్రం నాణ్యత లేకపోతే వెంటనే వాటిని రిటన్‌చేయాలని సూచించారు, విద్యార్థుల భోజనాల పై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పరిశీలించాలన్నారు, విద్యార్థులకు భోజనం పట్ల నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు, ఈ కార్యాక్రమంలో జిల్లా విద్యాదికారి సుశిందర్ రావు, డిఐఈవో వెంకయ్య నాయక్, మండల ఎంఈవో వెంకటయ్య తధితరులు పాల్గొన్నారు,



## కార్తీకమాస పుణ్యఫలం అందరికీ చేకూరాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** గత నెల రోజులుగా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా హిందూ సాంప్రదాయాల ప్రకారం జరుగుతున్న భక్తజన పూజ పుణ్యఫలాలు ప్రతి కుటుం బానికి రావాలని, ఈ సృష్టిలో మానవులతో పాటు సకల జీవరాశులు ఆయురా రోగ్యాలతో జీవించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భగవంతుడిని కోరారు. కార్తీకమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహిం చారు. అర్చన అభిషేకాలతో పాటు గోపూజను ప్రత్యేకంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల ప్రకారం కార్తీక మాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.



## పాఠశాలల బంద్ విజయవంతం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్), (ఎస్ఎఫ్ఐ), (పీడీఎస్‌యు)ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం అయినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ గురుకుల, సంక్షేమ హాస్టళ్ల, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతు న్నారని, వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సుమేర్, శివ, శంకర్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, నరేష్, రాహుల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ జయశంకర్‌ను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

## ఉద్యోగులు చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తుంటాయి

### -జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి

**వికారాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తుండి పోతాయని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలు అందించి పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్పెక్టర్ టి.జయశంకర్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవీ విరమణ పొందిన ఎస్ఐ ని శాలువా, జ్ఞాపికలతో సత్కరించి భాజా భజంత్రీలతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పదవి విరమణ పొందుతున్న టి.జయశంకర్ పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్‌గా, హెడ్ కాన్స్టేబుల్, ఏఎస్ఐగా, ఎస్ఐగా పదోన్నతి పొంది విరమణ పొందరని గుర్తు చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్‌లలో పలు రకాలుగా విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు. జయశంకర్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని, జయశంకర్ విధుల పట్ల అంకిత భావముతో ఉండి, సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న నేరుగా సంప్రదించాలని ఆయన తెలిపారు. పోలీసు శాఖ నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్‌లను త్వరలోనే అందించడం జరుగుతుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కార్యాలయ ఏఓ జ్యోతిర్మని, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆర్టీసి బస్సుల డ్రైవర్ల నిరసన

### - డ్రైవర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్

**పరిగి నవంబర్ 30 ప్రభాతవార్త :** పరిగి డిపోకు చెందిన 26 ప్రైవేట్ ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు శనివారం ఉదయం నుంచి విధుల్లోకి చేరకుండా నిరసన వ్యక్తం చేయడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. శనివారం ఉదయం నుంచి బస్సులు నడవకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. పరిగి డిపోకు చెందిన ప్రైవేట్ ఆర్టీసీ బస్సు షాద్నగర్ నుంచి పరిగి వస్తూ ఉండగా , కొందుర్గు సమీపంలో ప్రయాణికులు ఆవేశానికి లోనై, బస్సును ఆపలేదని డ్రైవర్ పై దాడి చేయగా డ్రైవర్ తీవ్ర గాయాలు పాలయ్యారు.. ఆర్టీసీ సిబ్బందికి రక్షణ కల్పించాలంటూ, దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డ్రైవర్లు నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న డిపో మేనేజర్ కరుణశ్రీ డ్రైవర్లతో మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని , విధుల్లో చేరాలని డ్రైవర్లతో నచ్చజెప్పి, మధ్యాహ్నం తర్వాత యధావిధిగా బస్సులు నడిచేలా చర్యలు చేపట్టారు... పరిస్థితిని గమనించి డిపో మేనేజర్ కరుణశ్రీ, తాం దూరు డిపో నుంచి 6 , వికారాబాద్ డిపో నుంచి 5 ,హైదరాబాద్ డిపో నుంచి 4 బస్సులను తెప్పించి ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా చూశారు.

## పాలమూరు రైతు సదస్సుకు తరలిన పరిగి నాయకులు



రైతు సదస్సుకు తరలివెళ్తున్న నాయకులు

**పరిగి నవంబరు 30 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగలో భాగంగా రైతు సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న కార్యక్రమానికి పరిగి నుండి నాయకులు, రైతులు తరలి వెళ్లారు..పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బస్సులను ప్రారంభించగా పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భూమన్న గారి పరశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, అగ్రికల్చర్ ఏడి, ఏవో, ఏపీఎం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగవర్ధన్, మండల ఉపాధ్యక్షులు ఆనందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాజ్, రైతులు, మహిళా సంఘాల నాయకులు పాలమూరుకు బయలుదేరారు.

## మాజీ సిఎం రోశయ్యకు నివాళులు

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం స్వర్గీయ కె.రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటంకు తూం కుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రం నుంచి నగరంలోని అమీర్‌పేటలోని మాజీ సిఎం రోశయ్య నివాసంకు వెళ్లి ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వర్ధంతి కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నివాళులు తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమిడి జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ



**యాచారం, నవంబరు 30, ప్రభాతవార్త** ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం ప్రశాంతత కలుగుతుందని ఈ యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల లక్ష్మి కళా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం నియో జకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ని బుగ్గ రామలింగేశ్వర స్వామిని యాచారం మాజీ ఎంపీపీ లక్ష్మి కళా వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రజలందరూ సుఖశాంతుల తో వర్ధిల్లాలి అంటే దైవ దర్శనాలు కార్తీక మాసంలో చేసుకోవాలని అన్నారు. కార్తీక మాసంలో దైవ దర్శనం, అన్న ప్రసాద దానం, గోదానం, పుణ్య స్థానాలతో ఎంతో పవిత్రత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యాదయ్య, ఈవో తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి

**యాచారం, నవంబరు 30, ప్రభాతవార్త** ఎస్సి వర్గీకరణతో దళితులలో ఐక్యత ను విచ్చిన్నానికి కుట్ర జరుగుతుందని జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ ఉన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నేడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే మాలల సింహ గర్జన సభకు యాచారం మండల మాల కుల బాంధవులు ఉద్యోగ, ఉపాధ్యాయ ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం ప్రచారం చేపట్టారు. జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ గ్రామాలని ఇంటింటా సైనికుల చైతన్యవంతమై అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ..సుప్రీమ్ కోర్ట్ తుది తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ జరిపినట్లయితే మాదిగలు మినహా మిగతా ఎస్సి ఉపకులాలు అన్నిటికీ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయ రంగాలలో పెను ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు వర్గీకరణ కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు దండుకునే కార్యక్రమమని ఇది దళితుల ఐక్యతను దెబ్బ తీసే విధంగా దళిత జాతుల నిర్మూలనకు దారి తీసే విధంగా తద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా ఉందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పించే చర్య అని దీనికి వ్యతిరేకంగా రేపు జరగబోయే మాలల సింహ గర్జన సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో యూత్ వ్యవస్థాపకులు మరాఠి యాదయ్య , కమిటీ సభ్యులు తెలగమల్ల నరేందర్ , కాలే యాదయ్య ,పంబాల యాదయ్య , మరాఠి నర్సింహ , పెరుమాండ్ల రాజు, బుగ్గారాములు , బండి అలెగ్జాండర్, పెరుమాండ్ల రమేష్ , గుండె రాఘవేందర్, తెలగమల్ల ప్రశాంత్, పంబాల శివాజీ , భూపతి సువర్ణ, పెరుమాండ్ల లక్ష్మమ్మ, యాదమ్మ, పాల్గొన్నారు.

## అందెలను కలిసిన రోడ్డు భూబాధితులు

**కందుకూరు, నవంబరు 30, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్ నుండి ఫోర్త్ సిటి మీర్ఖాన్‌పేట మద్య 300 వందల ఫీట్ల రోడ్డు నిర్మా నం చేపడితే భూసేకరణలో చిన్న సన్నకారు రైతులు భారీగా నష్టపోతారని ఈ విషయంలో మాకు న్యాయం జరిగేలా చూడా లని భూ బాదితులు శనివారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి నాయకులు అందెల శ్రీరాములు యాదవ్‌ను కలిసి గోడును వెళ్లబోసుకున్నారు. బాధిత రైతులకు బిజెపి అండగా ఉంటుందని ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెల్లడం జరుగుతుందని ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాల వలన ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని శ్రీరాములు పేర్కొన్నారు. బిజెపి రైతులకు అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.

## రైతు పండగకు తరలి వెళ్లిన రైతులు

**మాడ్గుల, నవంబరు 30 ప్రభాతవార్త :** మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ లో నిర్వహించే రైతు పండుగ సభకు మండలంలోని ఆర్కపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున రైతులు తరలి వెళ్లారు. మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ఆధ్వర్యంలో రైతు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కు స్వేచ్ఛ వచ్చింది. ప్రజా ప్రభుత్వం రైతు రాజ్యం మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు మండల నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిర్పవాడ దేవుడు శీను గారు, ఏర్పుల బిక్కయ్య చైర్మెన్ గారు , కళ్ళు తిరుపతి రెడ్డి గారు, మాజీ ఉప సర్పంచ్ యాచారపు బిక్కు గౌడ్ గారు, పల్లా దశరథ రెడ్డి గారు, గంజి యాదగిరి గారు, కొల్కులపల్లి ఇద్దిరాములు గారు,దొడ్ల యాదగిరి రెడ్డి గారు ,తోలు తిరుపతయ్య గారు , చిలకరాజు లక్ష్మయ్య గారు, జంపుల శ్రీను గారు,తోలు జంగయ్య గారు, గ్యార మహేందర్ గారు, మునుకుంట్ల ప్రవీ ణ్ గారు,పందుల కృష్ణ గారు, సీత దుర్గయ్య గారు, మోకురాల బ్రహ్మచారి గారు,ఏర్పుల శేఖర్, ఏర్పుల నాగేష్, గ్యార శేఖర్,షేక్ ఇబ్రహీం,షేక్ జహంగీర్ తదితరులు తరలి వెళ్లారు

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించే స్థలం పరిశీలన



పాఠశాల నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్ సిబ్బంది

**తలకొండపల్లి (నవంబరు 30), ప్రభాతవార్త** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ రెవెన్యూ గ్రామంలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించే స్థలాన్ని తలకొండపల్లి రెవెన్యూ బృందం శనివారం నాడు సందర్శించారు. గ్రామంలో సర్వేనెంబర్ 256 లో మొత్తం ప్రభుత్వ భూమి 52.00ఎకరాల భూమి ఉండడంతో అందులో 25 ఎకరాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు కేటాయించారు. ఇట్టి స్థలంలో తలకొండపల్లి తాసిల్దార్ నాగార్జున తన రెవిన్యూ బృందంతో వచ్చి పరిశీలించారు. పాఠశాల నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించి అక్కడున్న వ్యవసాయదారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ నాగార్జున, ఆర్ఐ మంజుల, సర్వేయర్ రవి, ఉన్నారు.

## వికాస్ తరంగిణీ ఆధ్వర్యంలో కార్తీక మాసం

**షాద్‌నగర్, నవంబరు 30 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌న గర్ బ్రహ్మంగారి దేవాలయంలో కార్తీకమాసం చివరి రోజును పురస్కరిం చుకొని వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కౌన్సిలర్లు శ్రావణి, చంద్రకళ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు యాదయ్య యాదవ్, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం, జమృద్ ఖాన్, ఇబ్రహీం, రఘు నాయక్, బాల్‌రాజ్ గౌడ్, అందె మోహన్, శ్రీకాంత్ రెడ్డి, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, సాయి, మహేష్ ఉన్నారు.

## డ్రగ్ పట్టివేత.. విక్రయదారుడి అరెస్ట్

**మేడ్చల్, నవంబర్ 30. ప్రభాతవార్త :** అక్రమంగా డ్రగ్‌ను తయారుచేసి విక్రహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, డ్రగ్‌ను స్వాదీనం చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లిడించారు. వివరాల ప్రకారం మేడ్చల్ చెక్‌పోస్ట్ ప్రాంతంలో అక్రమంగా డ్రగ్‌ను విక్రహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో, మేడ్చల్ పోలీసులు దాడులు నిర్వహించారు, ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 1 కిలో డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని విచారించగా అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సత్యనారాయణ కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్ ప్రాంతంలో నివాసముంటూ యాదగిరిగుట్టలోని శ్రీ యాదాద్రి లైఫ్ సైన్సెస్‌లో గత 7 సంవత్సరాలుగా పని చేస్తూ డ్రగ్స్ తయారు చేస్తున్నాడు. కాగా అతను మరి కొంతమందితో కలిసి మేడ్చల్ చెక్‌పోస్టు ప్రాంతంలో డ్రగ్స అమ్ముతుండగా పట్టుపడ్డాడు. ఈ దాడుల్లో అతని వద్ద 1 కిలో డ్రగ్‌ను స్వాధీనం చేసుకు న్నారు. ఈ కేసులో మొత్తం 8 మంది ఉండగా సత్యనారాయణ పట్టుపడగా మిగతా 7 మంది పరారీలో ఉన్నారని డిసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏసీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.